పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా । తిరుపతి జిల్లా । చిత్తూరు జిల్లా । వై.ఎస్.ఆర్. కడప జిల్లా ।

# ప్రధానిగా 4399 రోజులు పూర్తి దేవస్థానంలో పూజలు





బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ జూన్ 10. భారత ప్రధానిగా నరేంద్ర మోడీ సరికొత్త మైల్ స్టోన్ జూన్ 10 తో నెహ్రూ రికార్డ్ ని బ్రేక్ చేశారు. 2026 జూన్ 10వ తేదీ తో ప్రధాని నరేంద్ర మోడీ సరికొత్త రికార్డు క్రియేట్ చేశారు. ఎన్నికైన ప్రధానిగా ఎక్కువ కాలం పనిచేసిన మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పేరిట ఈ రికార్డు ఉన్నది. నెహ్రు 4398 రోజులు ప్రధానిగా చేశారు. 2004 మే 26న తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మోడీ 4399 రోజులు పూర్తి చేసుకొని నెహ్రు రికార్డ్ ని అధిగమించారు. ఈ సందర్భంగా ఆయనకు, అభినందనలు . భారత ప్రధాని నరేంద్ర మోడీ కి జొన్నవాడ శ్రీ మల్లికార్జున సమేత కామాక్షితాయి అమ్మవారి దేవస్థానం నందు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. పై కార్యక్రమంలో జొన్నవాడ దేవస్థాన ట్రస్ట్ బోర్డు మెంబర్ కీలుకుప్ప శ్రీనివాస్ యాదవ్ , బిజెపి కిసాన్ మోర్చా నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి పార్లపల్లి వెంకట మహేష్ నాయుడు, బిజెపి నాయకుడు మహిమలూరు శ్రీనివాసులు మరియు బిజెపి సీనియర్ నాయకులు సన్నపురెడ్డి అంకిరెడ్డి, మన్నవరపు . బాబు తదితరులు పాల్గొన్నారు.

# పాలచ్చురు, చావాలి గ్రామాలలో విలేజ్ హెల్త్ క్లినిక్ లకు భూమి పూజ





పెళ్లకూరు,పెన్ పవర్, జూన్ 10 గ్రామాలలో ఉన్న పేద ప్రజల ప్రాథమిక ఆరోగ్య అవసరాల కోసం ప్రభుత్వం విలేజ్ హెల్త్ క్లినిక్ లను ఏర్పాటు చేయడం జరుగుతుంది అందులో భాగంగా బుధవారం నాడు మండలంలోని పాలచూరు, చావాలి గ్రామాలలో తెలుగుదేశం పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడంలో కూటమి ప్రభుత్వం ముందుంటుందని అందులో భాగంగానే తల్లికి వందనం పథకం కింద ఒకటవ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువు తున్న ప్రతి విద్యార్థికి 13000 రూపాయలు తల్లుల అకౌంట్లో వేయడం జరుగుతుందని అదే గత వైసిపి ప్రభుత్వం లో కుటుంబంలో చదువుకున్న ప్రతి విద్యార్థికి అమ్మఒడి వేస్తానని అబద్ధపు ప్రచారం చేసి గెలిచిన తరువాత ఒక్కరికి మాత్రమే అమ్మఒడి వేసినా చరిత్ర వైసిపి ప్రభుత్వం ది అన్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతి పేదవాడికి పార్టీలతో సంబంధం లేకుండా సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసి ఆర్థిక భరోసా కల్పించడం జరిగిందని ఒక్క సూళ్లూరుపేట నియోజకవర్గం లోని సుమారు 6 కోట్ల రూపాయలను అందజేయడం జరిగిందన్నారు. గ్రామ స్థాయిలో ఉన్న ప్రజలు ఆరోగ్యపరమైన సమస్యలు ఎదుర్కోకుండా విలేజ్ హెల్త్ క్లీనిక్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని అందులో భాగంగానే పెళ్లకూరు మండలంలో ఇప్పుడు ఏడు హెల్త్ క్లినిక్ సెంటర్లకు భూమి పూజ చేయడం జరిగిందని, ఒక్కొక్క హెల్త్ క్లినిక్ సెంటర్ కు సుమారు 36 లక్షల రూపాయలు వెచ్చించి ప్రజల సౌకర్యార్థం గ్రామాల్లో నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా పార్టీ మండల కార్యదర్శి శిరసనం భేటీ చైతన్య కృష్ణారెడ్డి, నాగ్రవుల.లోకేష్ నాయుడు, రాకేష్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి ,దేవా రెడ్డి నాగేందర్ రెడ్డి,అక్రపాక. మాధవరెడ్డి , ముఖేష్ తదితరులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ‘1/3’ మూవీ వీడియో సాంగ్ విడుదల చేసిన మంత్రి కందుల దుర్గేష్

## చిన్న చిత్రాలకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుంది





రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూన్ 10 : రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా ‘1/3’ చిత్రానికి సంబంధించిన పూర్తి వీడియో సాంగ్‌ను శబరి మ్యూజిక్ ఛానల్‌లో బుధవారం విడుదల చేశారు.ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో సినీ పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ముఖ్యంగా చిన్న చిత్రాలను నిర్మిస్తున్న యువ దర్శకులు, నిర్మాతలకు ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. కొత్త ఆలోచనలతో మరిన్ని చిత్రాలు నిర్మించాలని ఆకాంక్షిస్తూ, ‘1/3’ చిత్రం ఘనవిజయం సాధించి నిర్మాతలు, దర్శకులు, నటీనటులకు మంచి అవకాశాలు రావాలని శుభాకాంక్షలు తెలిపారు.చిత్ర దర్శకుడు, రంపచోడవరం మండలానికి చెందిన గిరిజన యువకుడు సాయి మహేష్ మాట్లాడుతూ సామాజిక సందేశంతో ఈ చిత్రాన్ని రూపొందించినట్లు తెలిపారు. అన్ని వయసుల ప్రేక్షకులను ఆకట్టుకునేలా, ప్రతి ఒక్కరికీ ఉపయోగపడే విశ్వవ్యాప్త సందేశంతో ఈ చిత్రం రూపొందిందన్నారు.సహ దర్శకుడు డీఎస్ఎస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ స్థానిక ప్రతిభను ప్రోత్సహిస్తూ కొత్త నటీనటులతో తూర్పుగోదావరి జిల్లాలోని పలు ప్రాంతాల్లో చిత్రీకరణ చేపట్టినట్లు చెప్పారు.

వినోద్ ఛాయాగ్రహణం, అసద్ జె సంగీతం, శ్యామ్ ఎడిటింగ్, డీఐ, విజువల్ ఎఫెక్ట్స్ సహకారంతో చిత్ర నిర్మాణం పూర్తయిందన్నారు. త్వరలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని థియేటర్లతో పాటు ప్రముఖ ఓటీటీ వేదికలో కూడా ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు తెలిపారు. మంచి చిత్రాలను ఆదరించే తెలుగు ప్రేక్షకులు ఈ చిత్రాన్ని విజయవంతం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చిత్రంలోని ప్రధాన నటులు మహేశ్ తేజ, వెంకటేష్ ముత్యాల, దీపక్, నాని తదితరులు పాల్గొన్నారు.

# తోతాపురి మామిడి రైతులు పరిపక్వ దశలోనే కోత చేపట్టాలి : జిల్లా కలెక్టర్



చిత్తూరు : పెన్ పవర్,జూన్ 10 జిల్లాలో తోతాపురి మామిడి సాగు రైతులు పండ్లను పూర్తిగా పరిపక్వ దశకు వచ్చిన తరువాత మాత్రమే కోయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ బుధవారంఒక ప్రకటనలో తెలిపారు.మంచి ధరలు పొందేందుకు రైతులు తోటల్లో ఒకేసారి కోతకు బదులుగా దశలవారీగా (స్టాగర్డ్ హార్వెస్టింగ్) పంట కోత చేపట్టాలని తెలిపారు. జిల్లాలోని పల్ప్ యూనిట్లు ఈ ఏడాది ఆగస్టు నెలాఖరువరకు తోతాపురి మామిడి పండ్లను స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. దీంతో రైతులు తొందరపడి పంటను విక్రయించకుండా మార్కెట్ పరిస్థితులను పరిశీలించి దశలవారీగా విక్రయాలు జరపవచ్చన్నారు. అలాగే తోటల్లో పండ్ల ఈగ (ఫ్రూట్ ఫ్లై) సమస్యను నివారించేందుకు రైతులు భారత ఉద్యాన పరిశోధనా సంస్థ (ఐఐహెచ్ఆర్) సూచించిన మిథైల్ యూజినాల్ ట్రాప్లను ఏర్పాటు చేసి తగిన యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. మరోవైపు జిల్లాలోని పల్ప్ యూనిట్లు తోతాపురి మామిడి పండ్ల కొనుగోలులో స్థానిక రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. రైతులు నాణ్యమైన పండ్ల ఉత్పత్తి, సరైన కోత నిర్వహణ ద్వారా మెరుగైన ఆదాయం పొందాలని ఆకాంక్షించారు.

# బాలల కష్టం దేశానికి నష్టం సిస్టర్ విద్యా






విజయవాడ, పెన్ పవర్, జూన్, 10, తాడేపల్లి మండలం డోలస్ నగర్ లోఉన్న గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ మీటింగ్ హాల్ నందు 10-6-2026 బుధవారం న గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ స్వచ్ఛంద సంస్థ వారి చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ లో భాగంగా కోఆర్డినేటర్ సిస్టర్ విద్యా ఆద్వర్యంలో బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది ఈ సందర్భంగా సహాయక కార్మిక శాఖ అధికారి జే. ప్రభాకర్ మాట్లాడుతూ బాల కార్మిక నిషేధ మరియు నియంత్రణ చట్టం-1986 ప్రకారం, 14 సంవత్సరాల లోపు పిల్లలను ఏ రకమైన పరిశ్రమల్లో గానీ, వృత్తుల్లో గానీ కార్మికులుగా నియమించడం చట్టరీత్యా నేరం అని14 నుండి 18 సంవత్సరాల వయస్సు గల వారిని ‘కౌమార’ కార్మికులుగా వర్గీకరించి, ప్రమాదకరమైన పనులలో వారిని నియమించడాన్ని ఈచట్టం నిషేధిస్తుందని అయితే, పాఠశాల వేళలు కాకుండా తమ కుటుంబ వ్యాపారంలో సహాయపడటానికి లేదా వినోద రంగంలో (సినిమాలు, ప్రకటనలు మొదలైనవి) పనిచేయడానికి కొన్ని షరతులతో మినహాయింపు ఉంది అని పిల్లలను లేదా కౌమార వయస్కులను ప్రమాదకర పనులలో నియమిస్తే,యజమానికి రూ. 20,000 నుండి రూ. 50,000 వరకు జరిమానా లేదా 6 నెలల నుండి 2 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడుతుందని 2016లో చేసిన సవరణ ద్వారా ఈచట్టం మరింత కఠినతరం చేయబడిందని ప్రకారం చట్టాన్ని ఉల్లంఘిస్తే అది నాన్-బెయిలబుల్ నేరంగా పరిగణించ బడుతుందని మీ పరిసరాల్లో ఎవరైనా బాల కార్మికులను నియమించినట్లు గుర్తిస్తే లేదా బాల కార్మికులుగా పనిచేస్తున్న పిల్లలను రక్షించాలంటే చైల్డ్ హెల్ప్లైన్ నంబర్1098 ను సంప్రదించవచ్చు అని తెలిపారు.తరువాత సిస్టర్ విద్యా మాట్లాడుతూ బాలకార్మిక వ్యవస్థ అనేది బాల్యాన్ని నాశనం చేసి, పిల్లల శారీరక, మానసిక వికాసానికి ఆటంకం కలిగించే విధంగా వారిని శ్రామికులుగా మార్చే ఒక తీవ్రమైన సామాజిక సమస్య. 14 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న బాల బాలికలను చదువుకు, ఆటపాటలకు దూరం చేసి పనుల్లో పెట్టడాన్ని బాలకార్మిక వ్యవస్థ అంటారని బాల కార్మిక వ్యవస్థకు గల ముఖ్య కారణాలు పేదరికం: కుటుంబ పోషణభారం వల్ల తల్లిదండ్రులు తమ పిల్లలను చిన్నతనంలోనే పనులకు పంపవలసి వస్తుందని నిరక్షరాస్యత: తల్లిదండ్రులకు విద్య యొక్క ప్రాముఖ్యత తెలియకపోవడం మరియు చదువుకు అయ్యే ఖర్చులను భరించలేకపోవడం.అవగాహన లేకపోవడం పేద కుటుంబాలు పిల్లలను బడికి పంపితే వచ్చే భవిష్యత్తు గురించి సరైన అవగాహన లేకపోవడం.చౌకైన శ్రమ యజమానులు తక్కువ కూలికి ఎక్కువ గంటలు పని చేయించుకోవడానికి పిల్లలను ఇష్టపడతారని అలా చేయడం చట్ట రీత్యా నేరం అని అన్నారు. ఈ కార్యక్రమం లో డాన్ బోస్కో స్కూల్ హెచ్.ఎం ఫాతిమా రాణి, అంగన్వాడీ సూపర్ వైజర్

నీలిమ, ప్రజా స్వామ్య ఐక్య వేదిక నుండి కె.ప్రసాద్ గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిబ్బంది అత్తోట పోతురాజు అంబేద్కర్ , అబ్దుల్ కలాం, మహాత్మా గాంధీ బాలల పార్లమెంట్ గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ర్ టి ఐ హెచ్ విజయవాడలో మహిళా పారిశ్రామికవేత్తల సాధికారత అండ్ రీసెప్ ఎం ఎస్ ఎం ఈ కార్యక్రమం





విజయవాడ, పెన్ పవర్, జూన్, 10, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ డా. జి. లక్ష్మీష, పాల్గొని ర్ టి ఐ హెచ్ ప్రాముఖ్యత, డిజిటల్ ఎనేబుల్‌మెంట్ గురించి వివరించారు. ర్ టి ఐ హెచ్ విజయవాడలో జరుగుతున్న కార్యక్రమాలను అభినందిస్తూ, “ఎన్టీఆర్ జిల్లాలో ర్ టి ఐ హెచ్ ఉండడం మన అదృష్టం, అందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలి” అని సూచించారు. అలాగే ముఖ్యమంత్రి వన్ ఫ్యామిలీ -- వన్ ఇంట్రెప్రెనేర్ ” విజన్ సాధనకు మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ర్ టి ఐ హెచ్ సీఈఓ జి. కృష్ణన్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఈ-కామర్స్, జి స్ టి ట్రేడ్‌మార్క్, బ్రాండింగ్ మరియు వ్యాపారాభివృద్ధి అవకాశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా ఉద్యమ నమోదులు--6, వామార్ట్ లిమ్స్ నమోదులు--16, జి ఎస్ టినమోదులు--2, స్టార్టప్ నమోదు--1, ట్రేడ్ మార్క్ నమోదు--1 మరియు ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నమోదు--1 నిర్వహించబడింది. మధ్యాహ్నం భోజన విరామం అనంతరం వన్-టు-వన్ ఇంటరాక్షన్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, వామార్ట్ ప్రతినిధులు, న్యూ డిల్లీ వామార్ట్ వారిద్ది అమలు భాగస్వామ్య సంస్థ ప్రతినిధులు రోహిత్ ముఖర్జీ (అసోసియేట్ డైరెక్టర్ ),శంతను శ్రీవాస్తవ (ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ), ఐ పి ర్ అటార్నీ మరియు ఆర్ టి ఐ హెచ్ ప్రోగ్రామ్ అసోసియేట్స్ పాల్గొన్నారు. పాల్గొన్న వారందరూ కార్యక్రమాన్ని అభినందిస్తూ ఆర్టి ఐ హెచ్ విజయవాడ అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.

# జగన్మోహన్ రెడ్డి శవ రాజకీయాలు మానుకో టిడిపి పార్టీ బీసీ సెల్ అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య



గుంటూరు, పెన్ పవర్, జూన్, 10, ఈరోజు గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పిల్లి మాణిక్యాల రావు గారు పుట్టినరోజు సందర్భంగా వారికి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఈరోజు ఐటి మంత్రి లోకేష్ బాబు మాటలను వక్రీకరించిన శవాల పార్టీ, గొడ్డలి నేతలు బాధిత కుటుంబాలని పరామర్శిస్తున్న సమయంలో రాజకీయ నినాదాలు చేసిన గొడ్డలి పార్టీ నేతలు. రాజకీయం తరువాత మాట్లాడదాం అని విద్యాశాఖ మంత్రి లోకేష్ చెప్పినా వినలేదు. ఈ స్టీల్ ప్లాంట్ కాపాడింది మేము, ప్రతి ఒక్క ఉద్యోగి కుటుంబం బాధ్యత మాది అని ఐటీ మంత్రి లోకేష్ బాబు చెప్తుంటే, అందుకే ఇంత మంది చచ్చారు అంటూ వెటకారంగా శవ రాజకీయం చేసిన గొడ్డలి పార్టీ నేతలు.దానికి మంత్రి లోకేష్ స్పందిస్తూ, అలా హేళన చేయకండి, ఇక్కడ మీ కుటుంబ సభ్యులు చనిపోలేదు కాబట్టి, అలా మాట్లాడకండి, నేను చనిపోయిన కుటుంబాలతో మాట్లాడుతున్నా అంటూ కౌంటర్ ఇచ్చిన ఐటి మంత్రి లోకేష్ బాబు అంత మంచి చచ్చారు అంటూ హేళనగా మాట్లాడింది గొడ్డలి పార్టీ నేతలు. దానికి విద్యాశాఖ మంత్రి లోకేష్ కౌంటర్ ఇస్తూ మాట్లాడిన మాటలే కట్ చేసి, 10 సెకండ్ల బిట్ పదే పదే తిప్పుతున్న గొడ్డలి పార్టీ జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య హెచ్చరించారు

## రహదారులపై, బహిరంగ ప్రదేశాలలో నిర్మాణ వ్యర్థాలు అడ్డగోలుగా పడేసి వారిపై కఠిన చర్యలు కమిషనర్ కె.మయూర్ అశోక్



గుంటూరు, పెన్ పవర్, జూన్, 10, బుధవారం కమిషనర్ చంద్రమౌళీశ్వర నగర్, పట్టాభిపురం, కొరిటెపాడు, ఇన్నర్ రింగ్ రోడ్డు తదితర ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించి, అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, డ్రైయిన్ల పరిస్థితి, రహదారుల పరిశుభ్రత తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ పట్టాభిపురం ప్రధాన రోడ్డులోని డిఆర్ఎం ఆఫీస్ రోడ్ లో నిర్మాణ వ్యర్థాలు, మట్టి మరియు ఇతర సామాగ్రి పేరుకుపోయి ఉండటాన్ని గమనించి, అసంతృప్తి వ్యక్తం చేసి, గతంలో పలుమార్లు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, ఇటువంటి వాటిని అరికట్టడంలో సిబ్బంది అలసత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా రోడ్లపై నిర్మాణ వ్యర్థాలు పడేయకుండా చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం ప్రదర్శించిన స్థానిక ప్లానింగ్ కార్యదర్శికి షోకాజ్ నోటీసు జారీ చేయాలని సిటీ ప్లానర్‌ను ఆదేశించారు. విధుల నిర్వహణలో అలసత్వం, బాధ్యతారాహిత్యాన్ని ఏ పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ప్రధాన రహదారులు, కాలనీలు మరియు అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో నిర్మాణ వ్యర్థాలు పడేయడం వల్ల రాకపోకలకు అంతరాయం కలగడంతో పాటు ప్రమాదాలకు కూడా అవకాశం ఏర్పడుతోందని పేర్కొన్నారు. రహదారులకు ఇరువైపులా పేరుకుపోయిన డెబ్రిస్‌ను వెంటనే తొలగించి, నిర్దేశిత ప్రదేశాలకు తరలించాలని పారిశుధ్య మరియు టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. నగర పరిశుభ్రతకు భంగం కలిగించే విధంగా మట్టి, సిమెంట్, కాంక్రీట్ వ్యర్థాలు లేదా ఇతర నిర్మాణ సామగ్రిని బహిరంగ ప్రదేశాలలో వేస్తున్న వారిని గుర్తించి, నిబంధనల ప్రకారం భారీ జరిమానాలు విధించాలని సూచించారు. నగరంలో ఎక్కడా మురుగునీరు నిల్వ ఉండకుండా డ్రైయిన్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, వర్షపు నీటి పారుదల సక్రమంగా జరిగేలా చర్యలు చేపట్టాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. అలాగే వార్డ్ ల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి, పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పనులు జరిగే సమయంలో ఎమినిటి కార్యదర్శులు అక్కడే ఉండి పర్యవేక్షణ చేయాలన్నారు. పర్యటనలో ఎస్ఈ వెంకటేశ్వరరావు, డిఈఈలు రమేష్ బాబు, వెంకటరమణ, ఎస్ఎస్ సోమశేఖర్, ప్రజారోగ్య, ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కర్లపాలెం మండలంలో స్వచ్ఛ పథ కార్యక్రమం నిర్వహణ




బాపట్ల:( పెన్ పవర్ ) జూన్ 10 బాపట్ల జిల్లా కర్లపాలెం మండలంలో స్వచ్ఛ పథ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ లెవెల్ డెవలప్మెంట్ ఆఫీసర్ విజయలక్ష్మి పాల్గొని పరిశుభ్రత ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. స్వచ్ఛ పథ కార్యక్రమంలో భాగంగా పాతనందయపాలెం వెళ్లే రోడ్డు,కర్లపాలెం నుంచి గణపవరం వెళ్లే ప్రధాన రహదారిపై పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. రహదారి పరిసరాలను శుభ్రపరిచి, ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవోలు అయినంపూడి శ్రీనివాసరావు, పద్మావతి, సచివాలయ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు పేర్కొంటూ, స్వచ్ఛత కోసం ప్రజలు సహకరించాలని కోరారు.

## సాగులోకి బీడు భూములు - జల సంరక్షణపై దృష్టి





బాపట్ల:( పెన్ పవర్ ) జూన్10 బాపట్ల జలధార జలహారతి కార్యక్రమంతో బీడు భూముల్లో సిరులు పండనున్నాయి. ఒట్టి పోయిన భూముల్లో జలధారలు ప్రవహించనున్నాయి. నిరుపయోగంగా మారిన ఫీడర్ కాల్వలు వినియోగంలోకి రానున్నాయి. వర్షం నీటిని భద్రం చేయాలనే ప్రభుత్వం ఆలోచనలు కార్యరూపం దాలుస్తున్నాయి. కొన్నేళ్లుగా నిరీక్షిస్తున్న రైతుల ఆశలు ఇప్పుడు చిగురిస్తున్నాయి. పునరుద్ధరణ పనులతో ఫీడర్ కాల్వలు పునర్జీవం పోసుకుంటున్నాయి. దీంతో సాగునీటి సంఘాలలో ఉజ్జీవం రానుంది.

భూగర్భంలోకి

పర్చూరు మండలం నాగులపాలెం గ్రామంలో పంట కాల్వను ప్రభుత్వం ఎంపిక చేసింది. జలధార జలహారతి కింద పంట కాల్వను పునరుద్ధరించాలని నిర్ణయించింది. గ్రామంలో భూగర్భ జలాలు పెంచాలని సంకల్పించింది. ఇంజినీర్ల ద్వారా సర్వే చేసి ఆ కాల్వను వినియోగంలోకి తీసుకురావాలని నిశ్చయించింది. తక్షణమే కాల్వ పునరుద్ధరణ పనులను సాగు నీటి సంఘాల ద్వారా చేయడానికి ప్రభుత్వమే శ్రీకారం చుట్టింది. వర్షం కురిస్తే ఆ జలాలు కాల్వలోకి ప్రవహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. సాగునీటి కాల్వ ఆధునికీకరణతో భూగర్భ జలాలు పెరగనున్నాయి. జల మట్టాన్ని పెంచడానికి ప్రభుత్వం ప్రణాళికతో ముందుకు వెళ్తుంది.

గ్రామస్తులంతా కలిసి

భూగర్భ జలాలు పెంచాలని ప్రభుత్వ ప్రకటనతో గ్రామస్తులంతా ఏకమై శ్రమదానం చేస్తున్నారు. రాజ్యలక్ష్మి కల్యాణ మండపం నుంచి చెరువు వద్ద వరకు సామాజిక పంట కాల్వ పునరుద్ధరణ పనులు చేపట్టారు. ఆ పంట కాల్వ 950 మీటర్ల పొడవున, 4 మీటర్ల వెడల్పుతో ఒక మీటర్ లోతున తవ్వకాల పనులు ప్రారంభించారు. గ్రామస్తులంతా చెయ్యి చెయ్యి కలిపి, భుజం తట్టుకుని, "తట్టా బుట్టా చేతబూని" గుణపాలు, చెలకపారలతో 63 మంది గ్రామస్తులు ఆనందంతో పనులు చేస్తున్నారు. కాల్వలో చెత్తాచెదారం, చిల్ల చెట్లు, మట్టి తొలగింపు, పూడి పోయిన తూములు శుభ్రం చేసి వినియోగంలోకి తెచ్చేందుకు శ్రమదానం చేస్తున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఆ గ్రామానికి ప్రభుత్వం చేయూతనందిస్తుంది. దీంతో మరమ్మతు పనులు వడివడిగా సాగుతున్నాయి.

రైతులకు ప్రయోజనం

రైతుల ఇబ్బందులను తొలగించేందుకు ప్రభుత్వం జలధార జలహారతి కార్యక్రమాన్ని చేపట్టింది. కాల్వ పునరుద్ధరణ పనులు పూర్తి అయితే గ్రామానికి పుష్కలంగా సాగునీరు అందించే అవకాశం ఉంది. ఇప్పటివరకు నిరుపయోగంగా ఉన్న 150 ఎకరాలన్ని సాగులోకి రానున్నాయి. 75 మంది రైతులు లబ్ధి పొందుతారు. పరోక్షంగా సమీపంలోని పొలాలలో 26 వ్యవసాయ బోర్లు రీచార్జ్ కానున్నాయి. మొత్తం మీద రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## యోగను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలి. జిల్లా వైద్య అధికారి డాక్టర్ విజయమ్మ





బాపట్ల:( పెన్ పవర్ )జూన్ 10 అంతర్జాతీయ యోగా దినోత్సవం--2026 కార్యక్రమాల సందర్భంగా బాపట్ల పట్టణంలోని స్థానిక రథం బజార్‌లో బాపట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో బుధవారం "యోగాంధ్ర" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య అధికారి డాక్టర్ విజయమ్మ మాట్లాడుతూ, యోగ ఆరోగ్యకరమైన జీవనశైలికి ఉత్తమ మార్గమని అన్నారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతతను కూడా యోగ అందిస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ యోగను తమ నిత్య జీవితంలో భాగంగా అలవర్చుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. యోగాభ్యాసం ద్వారా ఒత్తిడి తగ్గి ఏకాగ్రత పెరుగుతుందని, అన్ని వయస్సుల వారు యోగ సాధన చేయడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం. హాసిని,యోగాంధ్ర నోడల్ ఆఫీసర్ చంద్రశేఖర్, డీపీవో ప్రభాకర్, డీసీహెచ్ పద్మావతి, ఐసీడీసీ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ రాధ మాధవి, డీఈవో శ్రీనివాస్ సింగ్ ఇతర జిల్లా అధికారులు వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## భాష్యం రామకృష్ణకు రాజ్యసభ అవకాశం దక్కడం శుభపరిణామం ఎమ్మెల్యే గళ్ళా మాధవి






గుంటూరు, జూన్, పెన్ పవర్, 10, తెలుగుదేశం పార్టీకి అంకితభావంతో సేవ చేసిన భాష్యం రామకృష్ణకు రాజ్యసభ అవకాశం దక్కడం శుభపరిణామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. బుధవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి, గళ్ళా రామచంద్రరావులు రాజ్యసభ అభ్యర్థి భాష్యం రామకృష్ణను మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... భాష్యం రామకృష్ణ పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎన్నో సంవత్సరాలుగా అండగా నిలుస్తూ వచ్చారని పేర్కొన్నారు. "నేను ఉన్నాను" అనే భరోసాను ప్రతి సందర్భంలోనూ కల్పిస్తూ, పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేసిన నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. తెలుగుదేశం పార్టీ పట్ల ఆయన చూపిన అంకితభావాన్ని, విధేయతను, సేవలను గుర్తించిన పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో భాష్యం రామకృష్ణ కి రాజ్యసభ అవకాశం కల్పించడం అత్యంత శుభపరిణామమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పార్టీ కోసం నిజాయితీగా పనిచేసే వారికి తగిన గౌరవం, బాధ్యతలు లభిస్తాయని భాష్యం రామకృష్ణ ఎంపిక మరోసారి నిరూపించిందని అన్నారు. రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా పెద్ద ఎత్తున అభిమానులు, నాయకులు, కార్యకర్తల సమక్షంలో జరిగిన కార్యక్రమం ఎంతో ఉత్సాహభరితంగా సాగిందని, అది పార్టీ శ్రేణుల్లో ఆనందాన్ని నింపిందని తెలిపారు. భాష్యం రామకృష్ణ కి శుభాకాంక్షలు తెలియజేయడానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ క్యాడర్ మొత్తం తరలివచ్చుడం సంతోషకర విషయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలు, పార్టీ శ్రేణుల తరఫున సంపూర్ణ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఆయనకు ఉంటాయని హామీ ఇచ్చారు.

## మోదీ రికార్డు ఎప్పటికీ చెక్కు చెదరదు : ప్రత్తిపాటి

### సుదీర్ఘకాలం దేశ ప్రధానిగా ఆయన భారతావనికి చేసిన సేవను ప్రజలు ఎప్పటికీ మరువరు.

### దేశ ప్రధానిగా మోదీ బాధ్యతలు చేపట్టి 4,399 రోజులు పూర్తైన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రత్తిపాటి.



చిలకలూరిపేట , పెన్ పవర్, జూన్ 10 : చిలకలూరిపేట : ప్రధాని హోదాలో మోదీ మొదటి సారి 2104లో చిలకలూరిపేటకు వచ్చినప్పుడే, మీరు సుదీర్ఘకాలం ప్రధానిగా ఉంటారని చెప్పానని, ఆ మాట నేడు నిజమైందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మోదీ పాలన 12 ఏళ్లు పూర్తైన సందర్భంగా స్థానిక బీజేపీ నేతలు బుధవారం పట్టణంలోని గంగా పార్వతీ సమేత ఉమామహేశ్వరస్వామి దేవస్థానంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ప్రత్తిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడారు.

మీరు చరిత్ర సృష్టించబోతున్నారని నాడే మోదీకి చెప్పాను..

ప్రధానమంత్రి మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు దేశంలోనే అత్యంత అనుభవజ్ఞులైన నాయకులని, వారి పాలనలో దేశం, రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఢిల్లీలో మోదీ.. ఏపీలో బాబు జోడీ ఉంటే రాష్ట్రంలో పేదరికం తొలగిపోయి, ఆర్థిక అసమానతలు లేకుండా పోతాయన్నారు. కూటమి పార్టీలు నిర్వహించిన బహిరంగసభ కోసం, ప్రధాని హోదాలో మోదీ చిలకలూరిపేటకు వచ్చారని, ఆనాడే మీరు మూడోసారి ప్రధాని కాబోతున్నారని, ఎక్కువకాలం దేశాన్ని పరిపాలించిన నాయకుడిగా చరిత్ర సృష్టించనున్నారని చెప్పినట్టు ప్రత్తిపాటి తెలిపారు. మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచానికే మార్గదర్శిగా నిలిచిందన్నారు. అభివృద్ధి, ప్రజాసంక్షేమంలో అటు కేంద్ర, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడటం గర్వించాల్సిన విషయమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు.

కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఏలూరి శశికుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరమకుశం శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి గట్టా హేమ కుమార్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు కొత్త కోటేశ్వరరావు, చెవూరి కృష్ణా, బీజేపీ నాయకులు పోట్రూ పూర్ణ చంద్రరావు, కోట పవన్ కుమార్ గాంధీ, వంశీ, వారికుటి నాగేశ్వరరావు, మహేష్, శ్రీనివాసరావు, రాజ్య లక్ష్మీ, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి వ్యవస్థ బలంగా ఉంటేనే ప్రజల ఆరోగ్యం బాగుంటుంది : ప్రత్తిపాటి

### పట్టణంలో రూ.52 లక్షలతో నిర్మించనున్న తాగునీటి పైపు లైన్ నిర్మాణ పనులకు ప్రత్తిపాటి శంకుస్థాపన



చిలకలూరిపేట , పెన్ పవర్, జూన్ 10 : చిలకలూరిపేట : తాగునీటి సరఫరా, నిర్వహణ వ్యవస్థలు బలంగా, మెరుగ్గా ఉంటేనే ప్రజలకు సురక్షితమైన తాగునీరు లభిస్తుందని, దాంతో వారి ఆరోగ్యం బాగుటుందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అభిప్రాయపడ్డారు. పట్టణంలోని 8, 12 వార్డుల్లో రూ.52 లక్షల 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన తాగునీటి వాటర్ పైప్ లైన్ నిర్మాణ పనులకు, స్థానిక నాయకులతో కలిసి ప్రత్తిపాటి బుధవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమానంతరం ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. మునిసిపాలిటీల అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని, రోడ్లు, డ్రైనేజ్ లు, తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాల నిర్వహణకు అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. గత పాలకులు ఐదేళ్లలో పట్టణంలో చేయలేని అభివృద్ధిని చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వం, కేవలం 20 నెలల్లోనే చేసి చూపిందన్నారు. ఎవరు మాటల నాయకులో.. ఎవరు చేతల నాయకులో ప్రజలు గ్రహించాలని, స్థానిక ఎన్నికల్లో మొత్తం వార్డులు కూటమిపార్టీలే క్లీన్ స్వీప్ చేసేలా జనం తీర్పు ఉండాలని ప్రత్తిపాటి కోరారు.

కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు ముల్లా కరిముల్లా, షేక్ వాహబ్, మురకొండ మల్లిబాబు, బేరింగ్ మౌలాలి, షేక్ అజారుద్దీన్, దరియావలి, అబ్దుల్ మజీద్, పిల్లి లెనిన్, గేరా రాము, జాషువా, బాజీ, బారి, బీడింగ్ కరిముల్లా, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, డి.ఈ అబ్దుల్ రహీమ్, అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులపై మంత్రి మనోహర్ ఆగ్రహం

తెనాలి (గుంటూరు జిల్లా):పెన్ పవర్,జూన్ 10 'పట్టణ అభివృద్ధికి ప్రతిపాదించిన పనులను చిత్తశుద్ధితో నెరవేర్చాలి. పని చేయడం ఇష్టం లేకపోతే వెళ్ళిపోవచ్చు. కానీ అప్పజెప్పిన పనిలో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదు' అంటూ మున్సిపల్ అధికారుల తీరుపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖరీఫ్‌లో రైతులకు ఇబ్బంది లేకుండా తూర్పు, పడమర, నిజాంపట్నం కాలువలలో వ్యర్థాలను తొలగించేందుకు ఈ నెల ఎనిమిదిన మున్సిపల్, ఇరిగేషన్ అధికారుల సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన పనులను మంత్రి పరిశీలించిన సంగతి తెలిసిందే. అయితే, బుధవారం తిరిగి పనులను సమీక్షించేందుకు ఆకస్మికంగా తనిఖీ చేశారు. తూర్పు కాలువలో తొలగించిన వ్యర్థాలను రోడ్డు వెంట మేట వేయటం, చెట్ల కొమ్మలను కూడా నరికి అక్కడే గుట్టలుగా వదిలేయడాన్ని గమనించిన ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసిస్టెంట్ మేనేజర్ రామారావు, ఎంహెచ్ఓ ఎం.ఏసుబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బందిని తీవ్రంగా హెచ్చరించారు. తక్షణమే వ్యర్థాలను తొలగించాలని, అప్పటి వరకు అక్కడ నుంచి కదిలేది లేదని రోడ్డు పక్కన ఉన్న ఓ రాయిపై భీష్మించుకుని బైఠాయించారు. దీంతో, అధికారులు జెసిబిలు, ట్రాక్టర్లు తెప్పించి వ్యర్థాలను తొలగించే పనిలో నిమగ్నమయ్యారు. ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పనులను పరిశీలించిన మంత్రి, కొంత విరామం తర్వాత నాలుగు గంటల సమయంలో కూడా ఆయా పనులను సమీక్షించారు.

# మోదీ యుగం విధాన నిశ్చలత నుంచి వికసిత్ భారత్ వైపు పీయూష్ గోయల్ కేంద్ర మంత్రి



విజయవాడ, పెన్ పవర్, జూన్, 10, 2014 నుంచి భారతదేశం అద్భుతమైన పురోగతిని సాధించింది. ఆర్థిక వ్యవస్థ మునుపటి కంటే ఎంతో బలోపేతమైంది, మౌలిక సదుపాయాలు స్పష్టమైన వృద్ధిని కనబరిచాయి, మహిళలు మరింత సాధికారత సాధించారు, రైతులకు మెరుగైన ధరలు లభిస్తున్నాయి, పేదలు మరింత సురక్షితంగా ఉన్నారు. ఈ మార్పులన్నింటి వెనుక ఒకే ఒక ఉమ్మడి సూత్రం.. ప్రధానమంత్రి మోదీ దూరదృష్టి, నాయకత్వం. భారతదేశ ప్రజలు ఆయన దూరదృష్టి, మానవీయ నాయకత్వానికి అండగా నిలిచారు. జూన్ 10 నాటికి ఆయన దేశానికి 4,399 రోజుల పాటు సేవలు అందించి, తొలి ఎన్నికల విజయం తర్వాత జవహర్‌లాల్ నెహ్రూ కొనసాగిన పదవీకాలాన్ని అధిగమించి, దేశంలోనే అత్యంత సుదీర్ఘకాలం పనిచేసిన ఎన్నికైన ప్రధానమంత్రిగా రికార్డు సృష్టించారు. ఈ చారిత్రాత్మక మైలురాయి భారతదేశ ప్రజాస్వామ్య ప్రయాణంలో ఒక ముఖ్యమైన ఘట్టం. 2014లో ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమై, మునుపటి యూపీఏ ప్రభుత్వ హయాంలో పాలసీ పక్షవాతం, అవినీతి, కుంభకోణాలు, వివాదాల కారణంగా ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్న సమయంలో దేశ ప్రజలు మోదీ ప్రభుత్వానికి నిర్ణయాత్మకమైన పగ్గాలను అందించారు. మానవీయ నాయకత్వం - 2014 నుంచి దేశం ఒక పరివర్తనాత్మక ప్రయాణాన్ని సాగిస్తోంది. మోదీ ప్రభుత్వం 81 కోట్లకు పైగా ప్రజలకు ఉచిత ఆహార ధాన్యాలను అందించింది, 58 కోట్ల జన్ ధన్ బ్యాంకు ఖాతాల ద్వారా ఆర్థిక సాధికారతను సాధ్యం చేసింది, 16 కోట్ల గృహాలకు నల్లా నీటి కనెక్షన్లను అందించింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య బీమా పథకమైన ఆయుష్మాన్ భారత్ ద్వారా 12 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షల ల వరకు ఉచిత వైద్య చికిత్సకు భరోసా లభించింది. నేటి యువ భారతీయులకు, మోదీ మొదట గుజరాత్ ముఖ్యమంత్రిగా, ఆ తర్వాత ప్రధానమంత్రిగా ప్రవేశపెట్టిన ఈ పరివర్తనాత్మక మార్పులకు ముందు జీవితం ఎంత సవాలుతో కూడుకుని ఉండేదో ఊహించడం కష్టం కావచ్చు. భారతదేశ వారసత్వంపై గర్వాన్ని, ప్రతిష్టాత్మక అభివృద్ధి ఎజెండాతో ముడిపెడుతూ, ఆయన తీసుకున్న నిర్ణయాత్మక, మానవీయ నాయకత్వం దేశాన్ని వికసిత్ భారత్ 2047 మిషన్ వైపు నడిపిస్తోంది. నారీ శక్తి ప్రధానమంత్రి దృష్టిలో మహిళలు కేవలం సహాయం పొందే లబ్ధిదారులు మాత్రమే కాదు, వారు దేశాన్ని నిర్మించే నిర్మాతలు. ఇందుకోసం మొదట ప్రాథమిక అవసరాలపై దృష్టి సారించారు: స్వచ్ఛ భారత్ మిషన్ కింద 12 కోట్లకు పైగా మరుగుదొడ్లను నిర్మించి, మహిళల భద్రత, గౌరవాన్ని పెంపొందించారు; అదే సమయంలో ఉజ్వల యోజన కింద 10 కోట్లకు పైగా ఉచిత ఎల్‌పీజీ కనెక్షన్లను అందించి, పొగతో నిండిన వంటగదుల ముప్పు నుంచి మహిళలకు విముక్తి కలిగించారు. బేటీ బచావో, బేటీ పఢావో చొరవ ద్వారా ఆడపిల్లల విద్య, సంక్షేమ ప్రాముఖ్యతను బలోపేతం చేశారు. నారీ శక్తి వందన్ అధీనియం ద్వారా దేశ శాసనసభలలో మహిళలకు మరింత ప్రాతినిధ్యాన్ని కల్పిస్తూ, మహిళల నేతృత్వంలోని అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడానికి ప్రధాని భరోసా ఇచ్చారు.

రైతుల సంక్షేమం

ప్రధాని మోదీ విధానాలలో రైతు సంక్షేమం ప్రధాన అజెండాగా ఉంది. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రైతుల సహకారానికి గుర్తింపుగా నేరుగా వారి ఖాతాల్లోకే ఆర్థిక సహాయం బదిలీ జరుగుతుంది. ఈ పథకం కింద దాదాపు 10 కోట్ల రైతు కుటుంబాలకు రూ.4.28 లక్షల కోట్లకు పైగా నిధులు పంపిణీ జరిగింది. ప్రభుత్వం కనీస మద్దతు ధరను ( ఎం ఎస్ పి ) పెట్టుబడి వ్యయం కంటే కనీసం 1.5 రెట్లు పెంచింది. అంతేకాక, అంతర్జాతీయంగా ఎరువుల ధరలు విపరీతంగా పెరిగినప్పటికీ, రైతులకు సరసమైన ధరలకే ఎరువులు అందేలా చేయడం ద్వారా వారిపై భారం పడకుండా రక్షించారు.

యువతకు అవకాశాలు

యువ భారతీయుల కోసం అవకాశాలను సృష్టించేందుకు మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమాలు రూపొందించడం జరిగింది. నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడం ద్వారా ఆధునిక ఆర్థిక వ్యవస్థకు అనుగుణంగా యువతకు నైపుణ్యాలను అందించడమే కాకుండా, అభివృద్ధి చెందుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ ) విప్లవాన్ని భారత్ సద్వినియోగం చేసుకునేలా తీర్చిదిద్దారు. స్టార్టప్ ఇండియా, ఆవిష్కరణలకు అందిన విస్తృత మద్దతు వల్ల ఎంతో మంది యువకులు ఉద్యోగాలు వెతుక్కునే స్థాయి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదిగారు. ఈ కార్యక్రమాలు దేశ ఆర్థిక వృద్ధికి, ఉపాధి కల్పనకు గణనీయంగా దోహదపడే సరికొత్త వ్యవస్థాపక విప్లవానికి బలమైన పునాది వేశాయి. ప్రధానమంత్రి నెలకొల్పిన ఈ చారిత్రాత్మక మైలురాయి ప్రాధాన్యతను కేవలం ఆయన పదవీకాలంతో కొలవలేము; దేశ ప్రగతిలో ఆయన చూపిన పరివర్తన, సాధించిన ఫలితాల పరిమాణమే దానికి అసలైన నిదర్శనం. ఆయన నాయకత్వం పేదలు, రైతుల సంక్షేమాన్ని, మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలను, ఎదుగుతున్న భారతదేశ లక్ష్యాలను పరిపాలనకు కేంద్ర బిందువుగా మార్చింది. దేశం ముందుకు సాగుతున్న కొద్దీ, 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణాన్ని సాధించాలనే పునరుత్తేజిత సంకల్పంతో ఈ పరివర్తనాత్మక ప్రయాణం కొనసాగుతూనే ఉంటుంది.

# పేటలో ఈ నెల 16న మెగా జాబ్ మేళా: అర్బన్ సీఐ రమేష్



చిలకలూరిపేట , పెన్ పవర్, జూన్ 10 : చిలకలూరిపేట : పట్టణంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 16వ తేదీ మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు అర్బన్ సీఐ పి. రమేష్ తెలిపారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో, మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఈ కార్యక్రమం జరగనుంది. పట్టణ పోలీస్ స్టేషన్ సమీపంలోని ప్రత్తిపాటి గార్డెన్స్‌లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ జాబ్ మేళా కొనసాగుతుంది. ఈ మేళాలో సుమారు 50 కంపెనీలు పాల్గొంటున్నాయని, దాదాపు 2,000 ఉద్యోగ ఖాళీలు అందుబాటులో ఉన్నాయని సీఐ పేర్కొన్నారు. 10వ తరగతి నుండి పీజీ వరకు విద్యార్హత కలిగి, 18 నుండి 35 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న యువతీ యువకులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ప్రతీ మూడు నెలలకొకసారి నిరుద్యోగుల కోసం ఇలాంటి ఉపాధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అర్హులైన హాజరై సద్వినియోగం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ కన్వీనర్ కంచర్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# పసుమర్రు వద్ద కార్ల ఢీ.. ఇద్దరు డ్రైవర్లకు గాయాలు



చిలకలూరిపేట రూరల్ , పెన్ పవర్, జూన్ 10 : చిలకలూరిపేట : మండలంలోని పసుమర్రు సమీపంలోని ఓడరేవు హైవేపై బుధవారం ఒక ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా వస్తున్న రెండు కార్లు ఎదురెదురుగా బలంగా ఢీకొన్నాయి. చిలకలూరిపేట నుండి చీరాల వైపు వెళ్తున్న స్విఫ్ట్ డిజైర్ కారు, అలాగే చీరాల నుండి చిలకలూరిపేట వైపు వస్తున్న ఫోర్డ్ కారు పసుమర్రు వద్దకు రాగానే ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

ఈ ప్రమాదంలో రెండు కార్ల డ్రైవర్లకు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే స్పందించి, గాయపడిన వారిని చికిత్స నిమిత్తం చిలకలూరిపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# టైర్ పేలి అదుపుతప్పిన కారు.. ఐదుగురికి స్వల్ప గాయాలు



చిలకలూరిపేట రూరల్ , పెన్ పవర్, జూన్ 10 : చిలకలూరిపేట : హైదరాబాద్ నుండి సూర్యలంక బీచ్‌కు వెళ్తున్న షిఫ్ట్ డిజైర్ కారు (ఏపీ 09 బివి 1251) పసుమర్రు గ్రామ మలుపు వద్ద టైర్ పేలడంతో అదుపుతప్పి పక్కకు పడింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ఐదుగురికి స్వల్ప గాయాలు కాగా, పేట రూరల్ పోలీసులు వెంటనే స్పందించి బాధితులను 108 ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రయాణికులందరూ క్షేమంగా ఉన్నారని ప్రాథమికంగా తెలిసింది. ప్రమాదానికి సంబంధించి మరిన్ని పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# చిలకలూరిపేటలో 16న మెగా జాబ్ మేళా

## 45 ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు




చిలకలూరిపేట , పెన్ పవర్, జూన్ 10 : చిలకలూరిపేట : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీ మంగళవారం చిలకలూరిపేటలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. పట్టణంలోని ప్రతిపాటి గార్డెన్స్‌లో ఉదయం 9 గంటల నుంచి ఈ జాబ్ మేళా జరగనుంది. ఈ జాబ్ మేళాకు సంబంధించిన గోడపత్రికను పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల ఆవిష్కరించారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. జాబ్ మేళాలో జోయాలుక్కాస్, డీమార్ట్, రిలయన్స్ జియో, టాటా క్యాపిటల్, కియా, ఐసుజు, ఎస్‌బీఐ కార్డ్, ఫ్లిప్‌కార్ట్, జెప్టో, క్వెస్, మహీంద్రా సీఐఈ,ఎంఆర్ఎఫ్‌తో తదితర సుమారు 45 ప్రముఖ కంపెనీలు పాల్గొననున్నాయి. 18నుంచి45 సంవత్సరాలవయస్సు కలిగిన ఎస్ఎస్సీ, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీటెక్, ఫార్మసీ, పీజీ విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరుకావచ్చని అధికారులు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు విద్యార్హతలు, అనుభవాన్ని బట్టి నెలకు రూ.15 వేల నుంచి రూ.50 వేల వరకు వేతనం లభించే అవకాశం ఉందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు బయోడేటా, విద్యా సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో నేరుగా జాబ్ మేళాకు హాజరుకావాలని సూచించారు. అభ్యర్థులు ముందుగా శినైపుణ్యం పోర్టల్‌రి (నైపుణ్యం.ఏపీ.జిఓవి.ఐఎన్) లో నమోదు చేసుకోవాలని, నమోదు చేసుకోని వారు జాబ్ మేళా ప్రాంగణంలోనే రిజిస్ట్రేషన్ చేసుకునే సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. మరిన్నివివరాలకు7842747682,7779858789,7702921219, 9848793357నంబర్లను సంప్రదించాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారులు కోరారు.

# పూర్తిగా ప్రజా భాగస్వామ్యంతో పులివాగుకు కొత్త జీవం

## ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





విజయవాడ, పెన్ పవర్, జూన్, 10, జి.కొండూరు మండలం, పినపాక గ్రామంలో బుధవారం నిర్వహించిన "జలధార--జలహారతి" కార్యక్రమం ప్రజా భాగస్వామ్యానికి, చైతన్యానికి ప్రతీకగా నిలిచింది. కొత్త అధ్యాయానికి పునాది అయింది. జిల్లాలో తొలిసారిగా పూర్తిగా ప్రజలు, రైతుల సహకారం, సామాజిక బాధ్యతతో ఫీడర్ ఛానల్ (పులివాగు) పునరుద్ధరణ చేపట్టి నీటి ప్రవాహానికి కొత్త జీవం పోశారు. గంగదేవి చెరువు ఫీడర్ ఛానల్ పూడిక తీసే పనులను జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ ప్రారంభించారు. ప్రభుత్వానికి ప్రజలు చేయికలిపితే మంచి ఫలితాలు సాధించవచ్చని నిరూపించిన ఈ ఘటన జల వనరుల సంరక్షణలో కొత్త మైలురాయిగా నిలిచింది. ఫీడర్ ఛానల్‌లో మేట వేయడం, కంప బాగా పెరిగిపోవడం వల్ల నీటి ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడ్డాయి. దీంతో చెరువులోకి నీటి చేరిక బాగా తగ్గింది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం చెరువుల్లో పూర్తిస్థాయిలో నీరు నిలిచేలా జలధార జలహారతి కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా 100 రోజుల కార్యాచరణతో వడివడిగా ముందుకుతీసుకెళ్తోంది. ఈ కార్యక్రమం స్ఫూర్తిగా తీసుకొని స్థానిక ప్రజలు మన చెరువు..

మన బాధ్యతగా భావించి, ప్రభుత్వంతో కలిసి ముందడుగు వేసి ఫీడర్ ఛానల్ పూడిక తీత పనులు ప్రారంభించారు. మనుషులు పనిచేయడానికి వీల్లేకపోవడం వల్ల యంత్రం సాయంతో పనులు ప్రారంభించారు. ఈ పనుల వల్ల దాదాపు 1,200 మీటర్ల ఛానల్ బాగయి.. వచ్చే వర్షాకాలంలో చెరువు బాగా నిండటానికి దోహదం చేస్తుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ జలవనరుల సంరక్షణలో ప్రజల చొరవ అత్యంత కీలకమని, ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజల భాగస్వామ్యం తోడైతే అభివృద్ధి మరింత వేగవంతమవుతుందన్నారు. పులివాగు ఫీడర్ ఛానల్ పునరుద్ధరణకు ముందుకొచ్చిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం, ప్రజలు కలిసి చేసిన ఈ మంచి పని ఓ నూతన అధ్యాయానికి నాంది పలుకుతుందని పేర్కొన్నారు.

ఇదే స్ఫూర్తి.. మిగిలిన చోట్లా వెల్లివిరియాలి: కలెక్టర్ లక్ష్మీశ జల వనరుల సంరక్షణ, రైతులకు సాగు నీరు, భూగర్భ జలాల పెంపు లక్ష్యాలతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా జలధార-జలహారతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోనూ 400కు పైగా చెరువుల్లో ఉపాధి హామీ అనుసంధానంతో అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు వెల్లడించారు. పులివాగు ఫీడర్ ఛానల్ అభివృద్ధి పనులు శ్రామికులతో చేయడానికి వీల్లేకపోవడం వల్ల గౌరవ ఎమ్మెల్యే దార్శనికత, ఆలోచన మేరకు ప్రజాభాగస్వామ్యంతో ఈ పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో ఆయన కూడా భాగస్వామ్యమయ్యారని తెలిపారు. ఇదే స్ఫూర్తి మిగిలిని నియోజకవర్గాల్లోనూ కనిపించి జలధార-జలహారతి కార్యక్రమంలో జిల్లాను నెం.1గా నిలపాలని కోరుకుంటున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ.రాము, సమన్వయ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# నటన... రాజకీయం..సేవా రంగాల్లో బాలయ్య తనదైన ముద్ర వేస్తున్నారు : ప్రత్తిపాటి

## నటుడు, శాసనసభ్యులు బాలకృష్ణ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ప్రత్తిపాటి.



చిలకలూరిపేట , పెన్ పవర్, జూన్ 10 : చిలకలూరిపేట: పట్టణంలోని ప్రత్తిపాటి నివాసం నందు తెలుగుయువత ఆధ్వర్యంలో నటులు నందమూరి బాలకృష్ణ జన్మదినం సందర్భంగా శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కేక్ కటింగ్ చేశారు. అనంతరం స్థానిక ఆర్యవైశ్య కల్యాణమండపంలో నిర్వహించిన నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం బాలయ్య అభిమానులు ఏర్పాటుచేసిన మజ్జిగ చలివేంద్రం ప్రారంభించి, మజ్జిగ వితరణ చేశారు. ఒకే వ్యక్తి అన్ని రంగాల్లో రాణించడం చాలా అరుదుగా చూస్తుంటామని, మా అభిమాన నాయకుడు, సహచర శాసనసభ్యులు, సోదర సమానులు నందమూరి బాలకృష్ణ అలాంటి వారిలో ఒకరని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. నటన..రాజకీయం.. సేవా రంగాల్లో బాలయ్య తనదైన ముద్ర వేస్తున్నారని, ప్రజలతో పాటు...అభిమానుల వెలకట్టలేని అభిమానంతో ఆయన నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ప్రత్తిపాటి ఆకాంక్షించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, టీడీపీ నాయకులు తుబాటి శ్రీహరి, కుమీర్, టీడీపీ గట్టినేని సాయి, జాస్తి కిన్ను, కొత్త కోటేశ్వరరావు, మురకొండ మల్లిబాబు, చెవూరి కృష్ణమూర్తి, పిల్లి కోటేశ్వరరావు, తేలప్రోలు సాంబశివ, అమరా మణి కుమార్, కొల్లిశెట్టి రంగా, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లాలి అన్నారు. అన్ని మండలాలలో జరిగే యోగాంధ్ర కార్యక్రమాలలో మండల స్థాయి అధికారులు, సిబ్బంది సచివాలయాల సిబ్బంది విధిగా హాజరు కావాలన్నారు. ఈ నెల 11వ తేదీన చీరాల వాడరేవులో యోగాసనాల కార్యక్రమం జరుగుతుందన్నారు. మండల స్థాయిలో ట్రైనర్లు శిక్షణ జరిగే ప్రాంతాలను మ్యాపింగ్ చేసుకోవాలన్నారు. గ్రామస్థాయిలో సామాజిక భవనాలు, సచివాలయాలు, దేవాలయాలలో శిక్షణ జరగాలన్నారు. ఈనెల 18వ తేదీన భట్టిప్రోలు బౌద్ధ స్తూపం వద్ద యోగాంధ్ర కార్యక్రమం మరింత కట్టుదిట్టంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పర్యవేక్షిస్తుందన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలకు హాజరయ్యే ఆసక్తిగల ప్రజల పేర్లను నమోదు చేయించాలన్నారు. కార్యక్రమం నిర్వహణపై మండల స్థాయి అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఇంచార్జి జిల్లా సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్.విజయమ్మ, ఆయుష్, యోగాంధ్ర నోడల్ ఆఫీసర్ డాక్టర్ డి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్ల నమ్మకం వేడుకలు జయప్రదంగా చేయాలి





బాపట్ల:( పెన్ పవర్ )జూన్10 రెండేళ్ల నమ్మకం వేడుకలు జయప్రదంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. రెండేళ్ల నమ్మకం, యోగాంధ్ర కార్యక్రమాల నిర్వహణపై నియోజకవర్గ, మండల స్థాయి అధికారులతో స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు, కేంద్ర ప్రభుత్వం ఏర్పడి 12 ఏళ్లు పూర్తైన సందర్భంగా "రెండేళ్ల నమ్మకం" పేరుతో వేడుకలు నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. ఈనెల 16వ తేదీన జిల్లాస్థాయిలో వేడుకల కార్యక్రమం జరుగుతుందన్నారు. పెద్ద ఎత్తున నిర్వహించే ఈ కార్యక్రమానికి 5,000 మంది హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు కార్యక్రమాలను జయప్రదంగా నిర్వహించాలన్నారు. జిల్లాస్థాయి కార్యక్రమానికి ముందు లేదా తర్వాత మండల, నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించుకునేలా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన మహిళలను ఈనెల 16న సన్మానించాలన్నారు. మహిళల సాధికారత కొరకు ప్రతి ఇంటి నుంచి లక్షాధికారులు పథకం ద్వారా ఎదిగిన మహిళలు, స్త్రీ శక్తి, మహిళల భద్రత తదితర అంశాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. జిల్లాస్థాయిలో నిర్వహించే కార్యక్రమంలో వివిధ శాఖల నుంచి ప్రత్యేకంగా స్టాల్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. యోగాంధ్ర కార్యక్రమాలు జిల్లాలో జయప్రదంగా నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. దేశంలో పుట్టిన యోగాతో ఎన్నో లాభాలు ఉన్నాయన్నారు. ప్రజలకు ఎంతో ఆరోగ్యం మెరుగుపడుతుంది, మానసిక ఒత్తిడి నుంచి విముక్తి పొందవచ్చని సూచించారు. ఎన్నో ప్రయోజనాలు ఉన్న యోగాను నిర్లక్ష్యం చేయరాదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రాధాన్యతగా భావిస్తున్నందున ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లాలి అన్నారు. అన్ని మండలాలలో జరిగే యోగాంధ్ర కార్యక్రమాలలో మండల స్థాయి అధికారులు, సిబ్బంది సచివాలయాల సిబ్బంది విధిగా హాజరు కావాలన్నారు. ఈ నెల 11వ తేదీన చీరాల వాడరేవులో యోగాసనాల కార్యక్రమం జరుగుతుందన్నారు. మండల స్థాయిలో ట్రైనర్లు శిక్షణ జరిగే ప్రాంతాలను మ్యాపింగ్ చేసుకోవాలన్నారు. గ్రామస్థాయిలో సామాజిక భవనాలు, సచివాలయాలు, దేవాలయాలలో శిక్షణ జరగాలన్నారు. ఈనెల 18వ తేదీన భట్టిప్రోలు బౌద్ధ స్తూపం వద్ద యోగాంధ్ర కార్యక్రమం మరింత కట్టుదిట్టంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పర్యవేక్షిస్తుందన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలకు హాజరయ్యే ఆసక్తిగల ప్రజల పేర్లను నమోదు చేయించాలన్నారు. కార్యక్రమం నిర్వహణపై మండల స్థాయి అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఇంచార్జి జిల్లా సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్.విజయమ్మ, ఆయుష్, యోగాంధ్ర నోడల్ ఆఫీసర్ డాక్టర్ డి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా తయారీపై అధికారులు దృష్టి పెట్టాలి



బాపట్ల:( పెన్ పవర్ ) జూన్10 ప్రత్యేక సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా తయారీపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. ప్రత్యేక సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా, ఎరువుల విక్రయాలపై అన్ని నియోజకవర్గ, మండల స్థాయి అధికారులతో స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. ప్రత్యేక సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా తయారీలో 2002 ఓటర్ల జాబితాకు 2019 ఓటర్ల జాబితాను సరిపోల్చి చూడాలని కలెక్టర్ ఆదేశించారు. బుధవారం 8,316 ఓట్లను పరిశీలించి విచారించినట్లు తెలిపారు. గడిచిన 24 గంటల్లో 151 మంది బిఎల్వోలు పనితీరులో ఎలాంటి పురోగతి లేక పోవడం ఏమిటని నిలదీశారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలనుసారం మొదటి ప్రాధాన్యతగా భావించి ఓట్ల పరిశీలన ప్రక్రియ చేపట్టాలన్నారు. నిర్లప్తంగా వ్యవహరించరాదని హెచ్చరించారు. ఇప్పటివరకు ఓటర్ల నుంచి 453 ఫోన్ కాల్స్ రాగా 418 పరిష్కరించామన్నారు. బిఎల్ఓ లు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జనగణన నమోదు ప్రక్రియలో సవరణలకు ఈనెల 15వ తేదీ వరకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని కలెక్టర్ చెప్పారు. జనగణన విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులంతా పరిశీలించి తప్పులు, పొరపాట్లు లేకుండా జనగణ నమోదు చేయాలన్నారు. ఎరువుల విక్రయాలు ఎంతో పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. జిల్లాలో 14,896 టన్నుల ఎరువుల నిల్వలు సిద్ధంగా ఉన్నాయన్నారు. జిల్లావ్యాప్తంగా 1,62, 366 మంది రైతులు ఉన్నారన్నారు. ఎరువుల విక్రయాలు పక్కదారి పట్టకుండా, సమర్థంగా నిర్వహించడానికి రైతుల పేర్లు ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు. ఇప్పటివరకు 91,115 మంది పేర్లు నమోదు చేసినట్లు వివరించారు. ఎరువుల విక్రయాలపై మండల స్థాయిలో అధికారులు సిబ్బందితో సమావేశాలు నిర్వహించాలన్నారు. అలాగే గ్రామస్థాయిలో రైతులకు విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఆన్ లైన్ లో నమోదైన రైతులకు మాత్రమే ఎరువులు విక్రయాలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రస్తుతం 82% నమోదు ప్రక్రియ ముగిసింది అన్నారు. ఆన్ లైన్ లో ఉన్న నిల్వలు ఫిజికల్ గా ఉన్న నిల్వలు సమానంగా ఉండాలని, అలా లేకపోతే బాధ్యులపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ విషయాన్ని అధికారులు గమనించాలని సూచించారు. ఈ సమావేశంలో ఇన్చార్జి జిల్లా సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, వ్యవసాయ శాఖ అధికారి ఏ లక్ష్మి, ఆర్డీవోలు, మండలాల నుంచి తహసిల్దార్లు, ఎంపీడీవోలు, నియోజకవర్గ మండల స్థాయి ప్రత్యేక అధికారులు, బి ఎల్ ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# పాలచ్చురు, చావాలి గ్రామాలలో విలేజ్ హెల్త్ క్లినిక్ లకు భూమి పూజ





పెళ్లకూరు,పెన్ పవర్, జూన్ 10 గ్రామాలలో ఉన్న పేద ప్రజల ప్రాథమిక ఆరోగ్య అవసరాల కోసం ప్రభుత్వం విలేజ్ హెల్త్ క్లినిక్ లను ఏర్పాటు చేయడం జరుగుతుంది అందులో భాగంగా బుధవారం నాడు మండలంలోని పాలచూరు, చావాలి గ్రామాలలో తెలుగుదేశం పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడంలో కూటమి ప్రభుత్వం ముందుంటుందని అందులో భాగంగానే తల్లికి వందనం పథకం కింద ఒకటవ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువు తున్న ప్రతి విద్యార్థికి 13000 రూపాయలు తల్లుల అకౌంట్లో వేయడం జరుగుతుందని అదే గత వైసిపి ప్రభుత్వం లో కుటుంబంలో చదువుకున్న ప్రతి విద్యార్థికి అమ్మఒడి వేస్తానని అబద్ధపు ప్రచారం చేసి గెలిచిన తరువాత ఒక్కరికి మాత్రమే అమ్మబడి వేసినా చరిత్ర వైసిపి ప్రభుత్వం ది అన్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతి పేదవాడికి పార్టీలతో సంబంధం లేకుండా సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసి ఆర్థిక భరోసా కల్పించడం జరిగిందని ఒక్క సూళ్లూరుపేట నియోజకవర్గం లోని సుమారు 6 కోట్ల రూపాయలను అందజేయడం జరిగిందన్నారు. గ్రామ స్థాయిలో ఉన్న ప్రజలు ఆరోగ్యపరమైన సమస్యలు ఎదుర్కోకుండా విలేజ్ హెల్త్ క్లీనిక్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని అందులో భాగంగానే పెళ్లకూరు మండలంలో ఇప్పుడు ఏడు హెల్త్ క్లినిక్ సెంటర్లకు భూమి పూజ చేయడం జరిగిందని, ఒక్కొక్క హెల్త్ క్లినిక్ సెంటర్ కు సుమారు 36 లక్షల రూపాయలు వెచ్చించి ప్రజల సౌకర్యార్థం గ్రామాల్లో నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా పార్టీ మండల కార్యదర్శి శిరసనం భేటీ చైతన్య కృష్ణారెడ్డి, నార్రవుల.లోకేష్ నాయుడు, రాకేష్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి ,దేవా రెడ్డి నాగేందర్ రెడ్డి,అక్రపాక. మాధవరెడ్డి , ముఖేష్ తదితరులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అపత్కాలంలో అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి..! ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



పెన్ పవర్ కారంపూడి జూన్ 10:- అపత్కాలంలో ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ కార్యక్రమం అనంతరం 26 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధితో పాటు ప్రజారోగానికి ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దపీట వేస్తున్నారని చెప్పారు. ఆరోగ్యాంధ్రగా రాష్ట్రాన్ని తీర్చేందుకు ముఖ్యమంత్రి శ్రమిస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, సీఐ శరత్, ఎంపీపీ బొల్నేడి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు పంగులూరి అంజయ్య, దుర్గి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సత్యం, మండల పార్టీ అధ్యక్షులు గోళ్ళ సురేష్ యాదవ్, బాలకృష్ణ, తండా మస్తాన్ వలి, బొమ్మెన శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఆశయాలను పుణికిపుచ్చుకున్న వ్యక్తి బాలయ్య మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి



పెన్ పవర్ కారంపూడి జూన్ 10 :-- ఎన్టీఆర్ ఆశయాలను పుణికిపుచ్చుకున్న ఆదర్శవంతుడు, హిందూపురం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఆర్ అండ్ బీ బంగ్లాలో అభిమానులు, టీడీపీ శ్రేణులు ఆధ్వర్యంలో జరిగిన నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా భారీ కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. అలానే స్థానిక మండల పార్టీ అధ్యక్షుడు గోళ్ళ సురేష్ యాదవ్ జన్మదిన కూడా ఒకే రోజు కావడంతో ఆయనకు కేక్ తినిపించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్న ఎన్టీఆర్ నట వారసత్వాన్ని, రాజకీయ సిద్ధాంతాలకు నిలువెత్తు నిదర్శనం బాలయ్య బాబు అని కొనియాడారు. హిందూపురం నియోజకవర్గాన్ని అన్నీ విధాలుగా అభివృద్ధి పర్చడమే కాకుండా, పారిశ్రామికంగా ముందుకు తీసుకుపోతున్నారని వివరించారు. నిత్యం ప్రజా సమస్యలపై ఆలోచిస్తూ.., ప్రజల్లో తండ్రికి తగ్గ తనయుడిగా బాలకృష్ణ మంచి గుర్తింపు తెచ్చుకుంటున్నారని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొల్నేడి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు పంగులూరి అంజయ్య, పంగులూరి పుల్లయ్య,దుర్గి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సత్యం, మండల పార్టీ అధ్యక్షులు గోళ్ళ సురేష్ యాదవ్, చప్పిడి రాము, బాలకృష్ణ, తండా మస్తాన్ వలి, బొమ్మెన శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభంజనం సృష్టించిన దుగ్గిరాల






బాపట్ల: (పెన్ పవర్) జూన్ 10 ఆంధ్రరత్న దుగ్గిరాలగోపాలకృష్ణయ్య నాయకత్వం వహించిన' చీరాల-పేరాల ఉద్యమం' చివికి చివికి పెను ప్రభంజనంగా మారింది. జాతీయ ఉద్యమాలలో అదొక మైలు రాయిలా నిలిచిందని బాపట్ల ఆర్డీఓ ఏ హరికుమార్ చెప్పారు. దుగ్గిరాల గోపాలకృష్ణయ్య 98వ వర్ధంతి సందర్భంగా బుధవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద గల ఆయన విగ్రహానికి ఆర్డీవో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. 1920లో నాగపూరులో జరిగిన కాంగ్రెస్ మహాసభ తీర్మానాలను ప్రజలకు చేరువ చెయ్యటం కోసం, దుగ్గిరాల ఆంధ్రదేశమంతా తిరిగి నాటి బ్రిటిష్ కుటిల నీతిని ఎండగట్టి ప్రజలను చైతన్యవంతులను చేసారు.ఆయన ఉపన్యాసాలకు తండోప తండాలుగా ప్రజలు రావటం చూసిన బ్రిటిష్ ప్రభుత్వం వారి గుండెల్లో రైళ్ళు పరిగెత్తాయి. ఆయన ఉపన్యాసాల మీద ఆంక్షను విధించి, ఆయనను జైలుకు పంపింది బ్రిటిష్ ప్రభుత్వం.

ఆయన త్యాగం నిరుపమానమై నది. ఆయన బాపట్ల తాసిల్దార్ కార్యాలయంలో పనిచేయడం రెవెన్యూ శాఖకి గొప్ప గౌరవం తీసుకొచ్చిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫోరం కార్య దర్శి డాక్టర్ పిసి సాయిబాబు, తహసీల్దార్ షేక్ సలీమా, సిడిపిఓ లక్ష్మీ పార్వతి, ఎస్ టి వో పరిశుద్ధరావు, న్యాయవాది తోట రామాంజనేయులు, రచయిత మల్లికార్జున, నాయకులు గురజాల శ్రీనివాసరావు, ఆవల వెంకటేశ్వర్లు ప్రసాద రావు, వరకుమార్ వర్రాసాంబు తదితరులు పాల్గొన్నారు.

# అంకిత భావంతో పని చేసిన అంగన్వాడీ టీచర్ ఆదర్శప్రాయురాలు..




బాపట్ల:( పెన్ పవర్ ) జూన్10 బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలో జరిగిన అంగన్వాడీ టీచర్ శ్రీమతి పాలేటి నాగేంద్రమ్మ ఉద్యోగ విరమణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని దుశ్శాలువాలతోను మరియు పూలమాలలుతోను సన్మానించి శుభా కాంక్షలు తెలియ జేసిన ఆ సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ తాంద్ర సాంబశివరావు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సభ్యులు తాంద్ర సాంబశివరావు మాట్లాడుతూ, శ్రీమతి పాలేటి నాగేంద్రమ్మ 44 సంవత్సరాల పాటు ఎలాంటి చిన్న మచ్చ కూడా లేకుండా ఈ గ్రామానికి అమోఘమైన సేవలు అందించి, ఎంతో మంది విద్యార్థులను ప్రయోజకులుగా మార్చటంలో అద్భుతమైన పాత్ర పోషించారు అని కొనియాడారు. అంగన్వాడీ సిబ్బందికి ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించే క్రమంలో ఎన్నో ఇబ్బందులతో కూడిన ఒత్తిడి ఉన్నప్పటికీ, చిన్న పిల్లల కోసం ప్రభుత్వం నిర్దేశించిన ఆశయాలను సంపూర్ణంగా పూర్తి చేస్తూ అద్భుతమైన సేవలు అందిస్తున్న ICDS అంగన్వాడీ సిబ్బందికి అభినందనలు తెలియ జేశారు. ఉద్యోగ విరమణ పొందిన అంగన్వాడీ టీచర్ శ్రీమతి పాలేటి నాగేంద్రమ్మ కు శుభా కాంక్షలు తెలియ జేసి, మిగిలిన శేష జీవితం సుఖ సంతోషాలతో వర్ధిల్లె విదంగా ఆ భగవంతుడు ఆశీర్వదించాలి అని ఎంపీటీసీ సభ్యులు తాంద్ర సాంబశివరావు కోరుకున్నారు. మండల వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ సిబ్బంది తో కలిసి జణూా ఎన్ లక్ష్మీ పార్వతి మరియు సూపర్వైజర్ ఖజీూ సౌజన్య లు కూడా బాధ్యతగా ఉద్యోగ విరమణ పొందిన తమ తోటి అంగన్వాడీ టీచర్ శ్రీమతి పాలేటి నాగేంద్రమ్మ సన్మాన సభలో పాల్గొని సత్కరించటం హర్షణీయం అని ఆ సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు తాంద్ర సాంబశివరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాలేటి నాగేంద్రమ్మ కుటుంబ సభ్యులు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ పెద్దలు గ్రామస్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.